క్లుప్తంగా

సీపీఆర్‌పై అవగాహన అవసరం: ఎంపీపీ



సీపీఆర్‌పై శిక్షణ ఇస్తున్న వైద్య సిబ్బంది

ఇబ్రహీంపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని ఎంపీపీ కృపేశ్ తెలిపారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో సీపీఆర్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని వైద్య బృందం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ.. గుండెనొప్పి వచ్చినప్పుడు సీపీఆర్ ద్వారా మనిషి ప్రాణాలు కాపాడవచ్చన్నారు. అందులో భాగంగానే మండల పరిషత్ కార్యాలయంలో ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీపీఆర్ చికిత్సపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నాగయ్య, మండల కార్యాలయ పర్యవేక్షకులు క్రాంతికిరణ్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

బొడ్రాయి జాతర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి, నాయకులు

మంచాల: మంచాల మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో బొడ్రాయి జాతర ఉత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆవిష్కరించారు. వచ్చేనెల 21నుండి 25వ తేదీ వరకు లోయపల్లితోపాటు అంబోత్ తండా, సల్లిగుట్ట తండా, సత్తి తండాలో బొడ్రాయి పండుగ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్ రెడ్డి, లోయపల్లిలోని వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మైసిగండిలో చలివేంద్రం ప్రారంభం

కడ్తాల్: సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ నేత తల్లోజు ఆచారి అన్నారు. మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో కేతావత్ శివానాయక్ జ్ఞాపకార్థం .. కేవీఆర్ రియల్ ఎస్టేట్ యజమాని కేతావత్ రెడ్యానాయక్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆచారి బుధవారం ప్రారంభించారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన రెడ్యానాయక్‌ను ఆచారి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తులసీరాం, బీజేపీ మండల అధ్యక్షుడు మాన్య, నాయకులు దుద్యానాయక్, నర్సింహ, శంకర్‌నాయక్, సాయిలాల్, లక్ష్మణ్‌నాయక్, చందన్‌నాయక్, హీరానాయక్, వెంకటేశ్, కిషన్, పత్యా, ప్రేమ్‌కుమార్, కేశవులు, ధశరథ్, వినోద్, సీతారాం, రాజు ఉన్నారు.

జేఏసీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటాం

రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ

తలకొండపల్లి: డీలర్ల రాష్ట్ర సంక్షేమ సంఘం జేఏసీ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రేషన్ డీలర్లు సమావేశమయ్యారు. రాష్ట్ర జేఏసీ తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉంటామని.. జేఏసీ తీసుకున్న నిర్ణయాలను ఏకగ్రీవంగా వారు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్, డేవిడ్, చుక్కయ్య, రవీందర్, విఠల్, వీరేష్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

3నుంచి రామలింగేశ్వర జాతర

మంచాల: మంచాల మండల పరిధిలోని జాపాల గ్రామంలో మే 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు శ్రీ ఆంజనేయ రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గుండ్ల కోటప్ప తెలిపారు. బుధవారం జాపాల గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు లట్టుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మల్లప్ప, స్థానికులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

కడ్తాల్: మండల పరిధిలో మంగళవారం రాత్రి కురిసిన వర్షం, ఈదురుగాలులకు దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. మండలంలోని ఎక్వాయిపల్లి, మక్తపల్లి, ముద్వీన్ గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన వరి, కూరగాయల పంటలను, మామిడి తోటల వివరాలను సేకరించారు. వరి 198 ఎకరాల్లో, కూరగాయలు 16 ఎకరాల్లో, మామిడి 22 ఎకరాల్లో దెబ్బతిన్నాయని మండల వ్యవసాయ అధికారి శ్రీలత తెలిపారు. పంట నష్టం వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేస్తానన్నారు. ఏఈఓ అభినవ్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

ఆట స్థలాలు ఏవి?

- మంచాల మండలంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటులో జాప్యం
- ప్రభుత్వ స్థలాలు లేకపోవడమే కారణమంటున్న అధికారులు
- క్రీడలకు దూరమవుతున్న యువత

మంచాల: గ్రామీణ ప్రాంత యువకులను క్రీడల్లో ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పల్లెల్లో 'తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణము'లను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. అందుకోసం ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద ప్రత్యేకంగా అవసరమైన నిధులను కూడా సమకూరుస్తుంది. గొప్ప లక్ష్యంతో ప్రారంభించిన ఈ పథకం గ్రామాల్లో స్థలాలు లేకపోవడంతో సక్రమంగా అమలు కావడం లేదు. వివరాల్లోకి వెళ్తే.. మంచాల మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అందులో ఇప్పటివరకు 12 గ్రామ పంచాయతీల్లో మాత్రమే తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. మరో 11 గ్రామాల్లో స్థలాలు లేక ఏర్పాటు చేయలేదు. ప్రతి గ్రామంలో తప్పక క్రీడా ప్రాంగణము ఉండాలనేది ప్రభుత్వ ఆదేశం. గ్రామంలో ప్రజలకు అనువైన చోట ఎకరా నుంచి అర ఎకరా పొలంలో క్రీడాస్థలం గుర్తించి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలి. అందుకు అవసరమైన నిధులు ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద మంజూరు చేస్తారు.

స్థలాల కొరత..

మండలంలోని 11 గ్రామ పంచాయతీల్లో స్థలం లేదనే కారణంతో ప్రభుత్వం తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయలేదు. అందులో లోయపల్లి, రంగాపూర్, అంబోత్ తండా, కొర్రం తండా, సత్తి తండా, బోడకొండ, ఎల్లమ్మ తండా, చీదేడ్, తదితర గ్రామాల్లో ప్రభుత్వ స్థలం అందుబాటులో లేదని ఏర్పాటు చేయలేదని అధికారులు తెలిపారు. ఆస్మత్‌పూర్, కాగజ్‌ఘాట్ గ్రామాల్లో ఏర్పాటు చేసేందుకు స్థలం ఉన్నప్పటికీ.. స్థలం వివాదాల కారణంగా అక్కడ ఏర్పాటు చేయలేదు. దీంతో ఆయా గ్రామాల్లోని యువత క్రీడలకు దూరమవుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఆయా గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



జాపాలలోని తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం

గ్రామాలకు సమీపంలో ఉండాలి



ప్రభుత్వం పల్లె ప్రగతి పేరుతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తోంది. అందులో భాగంగానే గ్రామాల్లో ప్రభుత్వ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తోంది. క్రీడా మైదానాలు గ్రామాలకు సమీపంలో ఉండటంతో పాటు అక్కడ అన్ని వసతులు ఉండాలి. యువత ప్రతిరోజు క్రీడలకు సమయం కేటాస్తే ఫిట్‌గా ఉంటారు.

– శేఖర్, ఆరుట్ల

రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



మండల పరిధిలోని 11 గ్రామాల్లో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయలేదు. ఆయా గ్రామాల్లో స్థలం లేకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వారు స్థలం చూపించిన వెంటనే ఏర్పాటు చేస్తాం.

– తేజ్‌సింగ్, ఎంపీఓ, మంచాల

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



ఆలయ కమిటీ సభ్యులకు చెక్కు అందిస్తున్న వరప్రసాద్‌రెడ్డి

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో శ్రీ కృష్ణ యాదవసంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణానికి ఐక్యతా ఫౌండేషన్ రూ.2 లక్షల విరాళం అందించింది. శ్రీ కృష్ణయాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మల్లికార్జునస్వామి దేవాలయ నిర్మాణ పనులను ఇటీవల ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షలు ఆర్థిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా ఆలయ ఆవరణలో బుధవారం జరిగిన కార్యక్రమంలో రూ.2 లక్షలను ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి అందించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలంయాదవ్, కృష్ణయ్య, గిరి, అశోక్, వెంకట్, శ్రీను, వెంకటేశ్, టిల్లు, నర్సింహ, జంగయ్య, వెంకట్, కౌన్సిలర్ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ–ఏలో చేర్చండి



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ముదిరాజ్ సంఘం నేతలు

కడ్తాల్: ముదిరాజుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏలోకి చేర్చాలని.. 52 సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు పింఛన్ మంజూరు చేయాలని, ముదిరాజ్ కులగణన చేపట్టాలని కోరారు. అనంతరం కల్వకుర్తి ముదిరాజ్ మహాసభకు వారు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు యాట నర్సింహ, రాఘవేందర్, రంగయ్య, శేఖర్, యాదయ్య, రాంచంద్రయ్య, జంగయ్య, రమేశ్, లక్ష్మయ్య, శ్రీను, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

గొల్లకురుమల సంక్షేమానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న దశరథ్‌నాయక్

జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్: గొల్లకురుమల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రావిచేడ్‌లోని రైతు వేదిక కార్యాలయంలో శ్రీమల్లికార్జున గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఆధ్వర్యంలో గొర్రెల పెంపకందారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. దశరథ్‌నాయక్ మాట్లాడుతూ.. గొల్లకురుమల సంక్షేమాన్ని గుర్తించిన ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ ప్రభుత్వమని.. కురమ, యాదవ సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై రెండో విడుత గొర్రెలను పంపిణీ చేస్తుందన్నారు. సర్పంచ్ భారతమ్మ విఠలయ్యగౌడ్, ఎంపీటీసీ గోపాల్, ఉప సర్పంచ్ వెంకటేశ్, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు బాలకృష్ణ, పశువైద్యుడు భానునాయక్, గొల్లకురుమ సంఘం అధ్యక్షుడు బీరప్ప, నాయకులు పాల్గొన్నారు.

టీఏవైఎల్ టికెట్లపై డిస్కౌంట్

హయత్‌నగర్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ జగన్

ఇబ్రహీంపట్నం: కండక్టర్లు.. ప్రయాణికుల పట్ల మర్యాదగా మసులుకోవాలని హయత్‌నగర్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ జగన్ అన్నారు. ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో బుధవారం కండక్టర్స్‌కు టీపీ సీటీ చాలెంజ్ ట్రైనింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంస్థ ఆదాయాన్ని పెంచుకోవాలంటే అధిక సంఖ్యలో ప్రయాణికులు బస్సుల్లో ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు కండక్టర్ల కృషి ఎంతో ముఖ్యమన్నారు. ప్రయాణికులతోనే ఆర్టీసీ మనుగడ సాగిస్తుందన్నారు. గురువారం నుంచి టీఏవైఎల్(ట్రావెల్ యాజ్ యు లైక్) రూ.100 టికెట్లపై 10శాతం డిస్కౌంట్, 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్స్‌కు టీఏవైఎల్ టికెట్ రూ.100పై 20 శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలో బుధవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి యాదవసంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్న నేపథ్యంలో మంగళపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద యాదవసంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, సర్పంచ్ నర్సింహారెడ్డి, యాదవ సంఘం అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, పశువైద్యాధికారి విజయ్‌కుమార్, నాయకులు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

తుర్కయంజాల్: వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ పరిధిలోని 18వ వార్డు(కమ్మగూడ) కౌన్సిలర్ కాకుమాను సునీల్ తెలిపారు. భవానీపురం కాలనీలో రూ.10 లక్షలతో చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. అభివృద్ధిలోల ప్రజలందరూ భాగస్వాములు కావలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రామయ్య, సుధాకర్, రమేష్, రాజు, రవి, భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూలో చేరిక

తుర్కయంజాల్: పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు సత్తిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నర్సింహ ఆ సంఘానికి రాజీనామా చేసి బుధవారం పీఆర్‌టీయూ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీలు పాతూరి సుధాకర్ రెడ్డి, కాటేపల్లి జనార్దన్‌రెడ్డి సమక్షంలో పీఆర్‌టీయూలో చేరారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పీఆర్‌టీయూ టీఎస్ విఫలమయ్యిందని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు అంజిరెడ్డి, చెన్నయ్య, సత్తారి రాజిరెడ్డి, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌కు చెందిన నీరడి స్వామికి చెందిన రెండు ఆవులు పిడుగుపాటుకు గురై మృతి చెందాయి. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ బుధవారం బాధిత రైతును పరామర్శించారు. తన ట్రస్టు ద్వారా రూ.25,000 ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీపీ నిర్మల, పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు అంబాజీ, సరిత, గణేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు అండగా ఉంటాం..

తలకొండపల్లి: అంతరించిపోతున్న కళలను బతికించుకుందామని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెంకటాపూర్‌లో శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి చరిత్ర వీధి నాటకాన్ని ప్రదర్శించనున్నారు. బుధవారం ఫౌండేషన్ సభ్యులచే రూ.10,000 నాటక కళాకారులకు అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్, నరేందర్‌గౌడ్, భరత్, శివ పాల్గొన్నారు.

201 మందికి వైద్య పరీక్షలు

తలకొండపల్లి: మండల పరిధిలోని వెంకట్రావ్‌పేట్‌లో బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ వెంకటేశ్, హైదరాబాద్ కామినేని ఆస్పత్రి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో 201 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి, ఉపసర్పంచ్ రవి, నాయకులు.. రేణురెడ్డి, రఘురాములు, అశోక్, సురేందర్, శేఖర్, వెంకట్‌రెడ్డి, బాలీశ్వర్, చంద్రయ్య, జహంగీర్, పుల్లయ్య, వెంకటయ్య, బుచ్చిబాబు, వైద్యులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ గ్రామసభ

తలకొండపల్లి: ఉపాధిహామీ నిధులతో ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నామని సర్పంచ్ స్వప్న అన్నారు. మండల పరిధిలోని చెన్నారంలో ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులపై బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. చేపట్టిన పనులు, ఎన్ని నిధులు ఖర్చు చేశారని సభలో చర్చించారు. ప్రతీ పైసాకు లెక్క ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వరలక్ష్మి, ఆంజనేయులు, డీఆర్‌పీ శ్రీనివాస్, టీఏ తానయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు జ్ఞాపిక అందజేస్తున్న నాయకులు

కడ్తాల్: రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలో ఇటీవల జరిగిన మినీ ప్లీనరీలో ప్రవేశపెట్టిన తీర్మనాలను ఏకగ్రీవంగా ఆమోదించడంతో బుధవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పల్లెప్రగతి కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి గ్రామాల్లో చర్చించాలని సూచించారు. మినీ ప్లీనరీలో సీఎం కేసీఆర్‌కు ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టే అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యేకు కడ్తాల్ గ్రామ సర్పంచ్ లక్ష్మీ నర్సింహారెడ్డి ఈ సందర్భంగా జ్ఞాపికను అందజేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం..

ఆమనగల్లు: కార్యకర్తలకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ చెప్పారు. మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త కదారి మల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కదారి మల్లయ్యకు బీఆర్‌ఎస్ సభ్యత్వం ఉండటంతో ప్రమాద బీమా ద్వారా రూ.2 లక్షలు మంజూరయ్యాయి. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మల్లయ్య భార్య లక్ష్మీదేవికి రూ.2 లక్షల చెక్కును అందజేశారు. ఇర్విన్ సర్పంచ్ పుష్పలత, జంగయ్య, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జైపాల్‌నాయక్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించండి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ఎమ్మెల్సీ కసిరెడ్డికి సాలాపూర్ గ్రామస్తుల వినతి

కడ్తాల్: భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని సాలార్‌పూర్ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, గ్రామస్తులు కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ రెవెన్యూ పరిధిలోని పలు సర్వే నంబర్లలో అనేక భూ సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఆయా భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో అవసరానికి భూమి విక్రయాలు చేసుకోవడానికి వీలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూముల క్రయవిక్రయాలు జరగకపోవడంతో.. ఆడపడుచుల పెళ్లిళ్లు చేయడానికి, పిల్లలను పై చదువులు చదివించడానికి అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జిల్లా నాయకులు భాస్కర్‌రెడ్డి, హన్మానాయక్, చందోజీ, జహంగీర్‌అలీ, యాదగిరిరెడ్డి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, బిక్కునాయక్, ప్రభులింగం, నరేశ్‌నాయక్, నాగరాజు, పాండు తదితరులు ఉన్నారు.

'కురుమ' భవన నిర్మాణానికి నిధులు



కురుమ సంఘం నేతలకు నిధుల ప్రొసీడింగ్ అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్: మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న కురుమ సంఘం భవన నిర్మాణాన్ని పూర్తిచేస్తామని జిల్లా ఎంపీటీసీల సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కురుమ సంఘం నాయకులతో ఆయన సమావేశమయ్యారు. కురుమ సంఘ భవన నిర్మాణం నిధులు లేక అసంపూర్తిగా ఉందని.. భవన నిర్మాణం పూర్తి చేసేందుకు సహకరించాలని కురుమ సంఘం నాయకులు శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. సంఘ భవన నిర్మాణ పనులకు మండల పరిషత్ నిధుల నుంచి రూ.2లక్షల ప్రొసీడింగ్‌ను సంఘం నాయకులకు ఆయన అందజేశారు. అనంతరం కురుమ సంఘం నాయకులు శ్రీనివాస్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, ఉప సర్పంచ్ రామకృష్ణ, గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు క్యామ చంద్రశేఖర్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు యాదయ్య, రమేశ్, నాగార్జున, రాములు, వెంకటయ్య, మల్లేశ్, మహేశ్, శివ, రమేశ్, రాజేశ్, శ్రీను, వెంకటేశ్ రాఘవేందర్ ఉన్నారు.

తెలంగాణలో రాక్షస పాలన

మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



జోడో యాత్రలో మాట్లాడుతున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

మంచాల: తెలంగాణలో రాక్షస పాలన సాగుతుందని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం మంచాల మండలంలోని ఆస్మత్‌పూర్, చాంద్‌ఖాన్ గూడ గ్రామాల్లో నిర్వహించిన హాత్‌సే హాత్ జోడో యాత్రలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ సర్కార్ రాక్షస పాలనను అంతం చేసే దిశగా ఉద్యమాలు చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకోసం అందరూ కలిసి రావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ, రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు, రూ.500కే వంటగ్యాస్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ, మండల అధ్యక్షుడు రాంరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ రాజు, ఎంపీటీసీ సభ్యుల ఫోరం మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, నాయకులు బోళ్ల జగన్, చేతాళ్ల సంజీవ, బుగ్గరాములు, మంఖాల దాస్, మండల కోఆప్షన్ సభ్యుడు వాజీద్, పీఏసీఎస్ డైరెక్టర్లు హన్మంత్‌రెడ్డి, వేణుగోపాల్‌రావు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించండి



వీఓఏల సమ్మెలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

వీఓఏల డిమాండ్

తలకొండపల్లి: వీఓఏలకు కనీస వేతనం రూ.26,000కు పెంచాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సమస్యల సాధనకై ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలు చేపట్టిన సమ్మె బుధవారానికి పదోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సమ్మెకు మద్దతు తెలిపారు. అనంతరం ప్రభాకర్‌రెడ్డి మట్లాడుతూ.. అర్హులైన వీఓఏలను సీసీలుగా గుర్తించాలని, ఆన్‌లైన్ పనిభారాన్ని తగ్గించాలని, రూ.10 లక్షల ఆరోగ్యబీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి అంజయ్యగుప్తా, మాజీ ఎంపీటీసీ రాములు, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్‌చార్జి అజీం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, అనిల్, సీఐటీయూ మండల కన్వీనర్ కురుమయ్య, నర్సింహ, కల్పన, అరుణ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వడగళ్ల బాధితులను ఆదుకోండి

ఎంపీటీసీ జ్యోతి

యాచారం: మంతన్‌గౌరెల్లి గ్రామంలో వడగళ్లు కురిసి తీవ్రంగా నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని ఆ గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు కొర్ర జ్యోతి డిమాండ్ చేశారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.. నెల కింద గ్రామంలో వడగళ్లు కురిసి 500 వరకు రేకుల ఇళ్లకు రంధ్రాలు పడినట్లు తెలిపారు. అధికారులు వచ్చి నివేదిక కూడా తయారు చేశారని, కానీ ఇంతవరకు పరిహారం అందజేయలేదని అన్నారు. ప్రభుత్వం ఆదుకోకపోతే ఆందోళన నిర్వహిస్తామని అన్నారు.